జీవితపు వెలుగునీడలు

(8వ పేజీ తరువాయి)

వులు తిరిగి వింటేవాడు.

ఇటువంటి జాతక కథలు చెప్పాలంటే ఆరో పెద్ద పురాణం అవుతుంది...ఇదీ, దామోదరం జీవితం!

ఆరోజు శనివారం...నిర్ణీత ముహూర్తానికే సత్యనారాయణవ్రతం వగైరాలు నిర్విఘ్నంగా, నిండుగా పూర్తి అయ్యాయి... కూని పూడి రమా నృత్యంతోనారంభమ్యంగా ఉంది...అంతా నెలాఖరు అన్నాడు...ఆదివారం నాడు అతిథులంతా వెళ్ళిపోయారు...దామోదరం సోమవారం వెళ్ళాడని తెలిసింది... వాణ్ణి గూర్చి తలుసుకోవాలని ఉబలాటం ఎక్కువైంది...

మధ్యాహ్నం పూడింటికి వెళ్ళాను... వాడు తీరికగా కూర్చొని శాంతమ్మతో కబుర్లు చెప్తున్నాడు...నన్ను చూసి వాళ్ళిద్దరూ సగౌరవంగా, సాదరంగా ఆహ్వానించారు...శాంతమ్మ ముందుగా 'కిసాస్' గ్రహ అంటించింది. "అంతా బాగున్నారా అన్నయ్యగారూ" అటూ...ఇంత ఐశ్వర్యం వచ్చినా శాంతమ్మలో రవ్వంతైనా అతిశయం, గర్వం కనపించలేదు...అదే వినయం, అదే గౌరవమన్నన మర్యాదలు!!

"అయితేమరినాకధేంటూవెమిత్రా" అని వాడి స్వీయ చరిత్రాలు వారి వింటూ మొదలు పెట్టాను...

"బ్రదర్ మన అదృష్టం, జాతక ఫలం మీ అందరికీ తెలిసినదేకదా?... ఇక్కడ రోజులు గడవటంలేదు... పట్నంపోతే యేదైనా ఉద్యోగం కొరకవచ్చునే ఆశతో రాజమండ్రికి పోయాను. మా పాత లెక్చరరు గారు, ఐ. ఎ. యస్. ప్యాసై రాజమండ్రి సబ్ కలెక్టరుగా వచ్చారని సామిత్రుడు కేశన్న చెప్పాడు...కాలేజిలో ఆ ఆల్లో చేరాక వారికి చాలా అభిమానం... మర్యాదగా యుంటుందని వారిని చూడ్డానికి ఇంటికి వెళ్లాను. నన్ను చూచి కౌగలించుకొని లోనికి తీసుకువెళ్ళి నా క్షేమ సమాచారాలు తెలుసుకున్నారు... నాదుస్థితికి విచారించి "నీవు రేపు నన్ను కలవకోపోయి నీకోవర్క్ కాయిప్పిస్తాను"అన్నారు... నాకు ఆశ్చర్యమేసింది మర్నాడువారిని కలవికున్నాను. నాముందిక అప్లికేషన్ తీసుకున్నారు.నన్ను తాలూకాఆఫీసులో గుమాస్తాగా నియమిస్తూ వారే ఆర్డరు యిచ్చారు. నా ఆనందానికి అవధులే లేవు... వెంటనే లేచి వారి పాదాలను స్పృశించాను... నా కన్నీటి బిందువులతో వారి పాదాలు తడిచాయి... వారి నుండి సెలవు తీసుకున్నాను. ఆరోజే తాలూకా ఆఫీసులో జాయిను అయ్యాను... సబ్ కలెక్టరుగారియిష్టడనని నన్ను తాసిల్దార్ చాలా బాగా ఆదరించే వారు... అందువల్ల మిగతా గుమాస్తాలూ గౌరవించేవారు. తాసిల్దార్ పై లంచగొండి దేరం మోపుతూ బోర్డునుండి చార్జిమెమో వచ్చిందానికి వేసేసంజాయిషీ వ్రాసియిచ్చాను...మరి దాని ప్రభావమోలేక వారిఅదృష్టమో అతడిపై తదుపరి చర్యలు ఉపసంహరించుకున్నారు. నాటినుండి వారికి నాపై గౌరవం ఎక్కువయింది. నన్ను రికార్డురూమ్‌నుండి సివిల్ సప్లయిస్‌కు మార్చారు: నాకేదైనా గిట్టుతుందని... నేను అందులోజాయిను అయినరోజే "సిమెంటు డి-కంట్రోలు" ఆర్డర్లు వచ్చాయి...నన్ను పురలరికార్డు రూమ్‌కే మార్చారు...ఇందులో పదిశాతం తగ్గింపు క్రింద నన్ను ఊడబెరిశారు...ఏదో ఆనందంగా ఒక ఆరునెలలైనా ఉపాధిదొరికింది...అక్కడికే నాకు సంతృప్తి! కాని నా జీవనం యెలాగ? తుక్కికి ఉద్యోగం కావాలి... నేను ఉద్యోగంలోయుండే రోజుల్లో రామయ్యగారితో పరిచయమేర్పడింది వారు అకలకు అధికారి...నాకు తాసిల్దార్, సబ్‌కలెక్టరు వద్దనున్న పరిచయం తెలుసుకొని వారి స్వంత విషయాలలో నా సహాయాన్ని అభ్యర్థించారు...నేడు వారి నుండి ఒక్క పైసా అయినా తీసుకోకుండా చాలా రకాలుగా సహాయం చేశాను. వారికి బియ్యం వ్యాపారం లైసెన్సు యిప్పించాను. వారిచే అంగడి పెట్టించి వాటి లేఖా చారాలూ వగైరా నేనే చూచే వాణ్ణి. ఒక్కోసారి వారి గొడవులకు రాత్రిళ్ళు కాపలా కూడా కాశాను. వారు నాతో మాట్లాడే తీరును బట్టి నాపై వారికి చాలా దయా అభిమానమూ ఉందనుకున్నాను.. అప్పుడప్పుడు "నీవేదయినా వ్యాపారం చేయవోయి...నీవు ఉద్యోగాలకు పనికిరావు... నీ తెలివి తేటలు వ్యాపారానికైతే బాగా పనికి వస్తాయి" అని అంటే"వ్యాపారానికి డబ్బుకావాలి... అది ఉంటే యింత దూరం రాసుకరండి" అని నేనంటే

"ఛీ... నీవు అడిగితే ఆ మాత్రం నేను సాయం చేయనా" అని ప్రోత్సాహకరంగా మాట్లాడే వారు... అప్పుడు వారి సలహా గుర్తుకువచ్చి వారిని సహాయం చేయమని అభ్యర్థించాను. నేను చేయలేనే వ్యాపారాన్ని గూర్చి వివరంగా వివరించాను...బాగు నచ్చినగవుతో, అర్థ నిమీలిత నేత్రాలతో ఓపికగా. శాంతంగా విని-"చూడు దామోదరం... నీవైనే చాలామంచి వాడివే! నీ తెలివితేటలంటాడవు ... యోగ్యుడవు... అంత వరకూ నీపై విశ్వాసం లేకపోతేను... ఐతే, నీకు యిక్కడ ఆఫీసు పాస్టులు లేవు ...ఉద్యోగాలు కూడా లేవు... చూస్తూ చూస్తూ లేనిలేకుండా ఇంతడబ్బు నీకు యెలా అప్పు యివ్వగలను? ఖర్చు కాలి నీ వ్యాపారానికి నష్టంవస్తే నా డబ్బు గతం కావాలి?" అని ప్రశ్నించారు...వారి కసుమిష్ట కలిగింది...నా నిజస్థితి అర్థమయింది ... నాకు నవ్వు వచ్చింది... వారికి నమస్కరించి సెలవు పుచ్చుకున్నాను.

నా పరిస్థితి యేమి జాగుచేయలేదు. భవిష్యత్ అగమ్యగోచరమయింది. పైగా శాంతమ్మ మాటలోపలి రోజులు జాగుచేయవద్దు... యెంచేత నాకు తట్టింది. శాంతమ్మగారి అనుమతి నడిగి...తనని అడిగి రాత్రికి రాత్రి రాజమండ్రి వదిలివేశాను. నేను పైదరాబాదుకు కట్టుబట్టలతో వెళ్ళిపోయాను...నా బాల్యమిత్రుడు ప్రసాద్ రూమ్‌లో చేరాను...నాకథంతా విని "తమ్ముడూ నీకుఉద్యోగమో, ఉపాధో దొరికేవరకూ యిక్కడే ఉండొచ్చు... నీవేమీ బిడియపడొద్దు...ఉన్నంతలోనే యిద్దరమూ పంచుకొని వాయిగానాళంగడపుదాం"... అని ధైర్యం కలిగించాడు... వీదవాడ్డ నా వీడి హృదయం యెంత విశాలమైనది! వాడు రెవిన్యూ శాఖలో పనిచేస్తున్నాడు...వాడి ద్వారా హాస్టల్‌లోని గుమాస్తాలూ, సూపరింటెండెంటు చేస్తమయ్యారు...బోర్డు డి ప్యూటీ సెక్రటరీగారి అబ్బాయికి ట్యూషనిస్తే నన్ను యేర్పాటుచేశాడు. బోర్డులు రాష్ట్రం నాలుగు మూలలనుండీ అనేక మంది పార్టీలూ అర్జీదార్లూ వస్తూంటారు... ఒక ఆలోచన నామెదడులో మెరసింది... వాళ్ళకూ ఉద్యోగస్థులకూమధ్య నేను 'లైజాన్' ఆఫీసరుగా వ్యవహరిస్తే! ప్రసాద్ యిందుకు బాగన్నాడు... ఆ వచ్చిన పార్టీలను కలసికొని వాళ్ళ కోర్కెలు తెలుసుకొని, అందుకు సంబంధించిన ఆఫీసు వాళ్ళతో, రాయబారాలు నడిపి పేరాలు కుదిర్చి, పనులు నెరవేర్చే వాణ్ణి, దాని వల్ల మనకూ కాస్తగిట్టేది ఈ విధంగా మూన్నెల్లు గడచే సరికే మనకు పరవాలేదనిపించింది... రెవిన్యూ బోర్డు ఎనటి సందర్భంలో స్వంతంగా ఒక రూమ్ తీసుకున్నాను... ఒక పాత టైపు రైటర్ సంపాదించాను...రాసుకోవాల్సిన సమస్తపార్టీలు ఎక్కువయ్యారు... ఇప్పుడు సెక్రటేరియట్ పనులు కూడా వస్తున్నాయి... సాయంకాలం అన్నిఆఫీసు ఉద్యోగులూ మనరూమ్‌చేరేవారు ... వాళ్ళ పనులు కూడా చేస్తూండేవాణ్ణి... మరికొందరు నెలాఖరి రోజుల్లో మనదగ్గరకు అప్పులకు వచ్చేవాళ్ళు...

రాజమండ్రిలో చేసిన పాపకాలన్నీ తీర్చి వేశాను...శాంతకు వారం వారం డబ్బు టానిక్కులూ పీరలూ పంపిస్తూండేవాణ్ణి ... నేనూ మంచి బట్టలు కుట్టించుకున్నాను...

ఒకరోజున, సాయంకాలం ఆఫీస్ సర్కిల్‌లో నాచిన్నవాటి స్నేహితుడు గిరీశం కనిపించాడు... మేం కలసి అప్పటికి ఒక దశాబ్దం దాటిందనుకుంటాను ...నన్ను జాగ్రాగానే గుర్తుపట్టాడు...

"ఇక్కడేం చేస్తున్నావురా?" అని అడగ్గానే మన చరిత్రంతా చెప్పేశాను ...వాడికి మన జాతక చరిత్ర చిన్నప్పటి నుండి తెలుసు! నవ్వుతుంటూవిని-

"ఇదంతా బాగానే ఉంది కానీ, నీకుమాంచి ఉపాధి చూపెడ్తాను... వస్తావా?"

"ఇంకేందుకురా? ఈ వ్యాపకం బాగానేయుంది"

"ఈ వ్యాపారం యిలాగే ఉండనివ్వు...దీనితోడు మరోపైడ్ బిజినెస్"

"అదేమిటి?"

"నీకిప్పుడేమీ చెప్పను... రాత్రికి నీ రూమ్‌కు వస్తాను...మంచి బట్టలు వేసుకో...బాగోరా...అంతే" అని చక్కాపోయాడు...అంతు దొరకని ఆలోచనతో నేను రూమ్‌కుపోయి వాడి కోసం యెదురుచూస్తూ కూర్చున్నాను. సరిగ్గా తొమ్మిది గంటలకు వచ్చాడు... ఒక టాక్సీతీసుకొని నిజాంబాద్ వెళ్ళాము...ఒక పెద్ద మేడలోనికి వెళ్ళాం...అదొక పెద్ద పేకాట క్లబ్బు. అంతా మూడు ముక్కలాట...ఫ్లాష్ ఆడుతున్నారు. అక్కడి మిత్రులకు నన్ను పరిచయం చేశాడు. నన్ను ఒక టేబిల్ దగ్గరకు తీసుకుపోతూ "ఒరేయ్...నేను 'ఫ్లాష్' టేబిల్ దగ్గర కూచుంటాను...నీవు నా యెదటి ఆగగాడివద్ద కూర్చో... అంతే నేను గెలిచి నా నీకు చేరు యిస్తాను... అదే నీపార్ట్ టైమ్ జాబ్. తెలిసిందా" నాకు నిజంగానే నవ్వు వచ్చింది... అలాగే చేశాను ఆ రోజు ఆట అంతా గిరీ శానిదే! ఒక్కగంటలోనే రెండు వేలు వచ్చాయి... నావాటాగా రెండు వందలు యిచ్చాడు అప్పటి నుండే ప్రతిరోజూ యిద్దరమూ కలసి యేదో క్లబ్బుకు పోతూండే వాళ్ళం... నేను యెవరి దగ్గర నిలబడితే వాడు మసి! గిరీశం సంపాదనా బాగా పెరిగింది... నా పెర్సంటేజి నాలుగగాణాలకు పెరిగింది...రెండు నెలల్లోనే నాకు మూడు వేలకు పైగా దక్కింది... శాంతప్రసన్నురాలిది... 'రవి' పుట్టాడు. రవి బారసాల చాలా వైభవంగా జరిపించాను... ఇంతే పనజాతకం అందరూ ఆశ్చర్యపోయింది. వయసుగా రెండు పొస్టులు మించి యేక్లబ్బులూ వెళ్ళలేదు... దేహంపై గల అభిమానమే అందుకు కారణం!

ఒక రోజున క్లబ్బు నుండి వచ్చి భోజనం చేసి ప్రక్కన పడుకుని కబుర్లు చెప్తూ... నా వాళ్ళతో లేదో ఎవరో తలుపుబాదినట్టయి విసుగ్గాలేచి తెరిచాడు. గిరీశం మరో అసామీకలిసి వచ్చారు.

"ఏరా! యింతరాత్రి వచ్చావు" అని వాళ్ళని పలుకరించాను.

"రేయన నాపెళ్ళాందు ... మదాగోష్ఠి యజమానీ...చాలామంచివాడు... వాడిమీదు ఉపకారంచేసి వాడి బతుకు నిలబెట్టాలి" అని రేమిడీ చెప్పేస్తుంటే నేను మీ ఆర్థం కాలేదన్నట్టు చూశాను. అదిగ్రహించిన అయ్యరు

"మనహోటలును ఎటు ప్రక్కన పెట్టాలి వస్తుంది...మనకేలాంటి పడి పోయాయి...కలాగుతుంటే మరొక ఒక నెలలో దివాళా"అని టూకీగాచెప్పాడు ఆపైన నాకర్తవ్యాన్ని బోధిస్తూ

"మీగూర్చి గిరీశంగారు చెప్పారు... మీరు ఆహోటలులో మకాం పెట్టాలి... మీసాపాటూ అంతా అక్కడే! దుడ్డు నేనే యిస్తాను...నెలలోగా ఆహోటలు మూసవడితే మీకుమంచిజీతంయిస్తాను" అని సూటిగా తెలిపాడు...

"ఇసాం యేం ఇస్తావ్"

"యేదో తమరే శలవియ్యాలి... నేనూ బీదవాణ్ణి"

"అయిదువేలు" అన్నా ... మన గిరాకే ఎక్కువగా యుందిగా

"వాడు ఆముదంముఖంపెట్టి గిరీశం వైపు చూచాడు...గిరీశం మూడున్నరకుకుదిర్చాడు ...నేనూఒప్పుకున్నాను బయానాకూడా యిచ్చాడు...మర్నాటి ఉదయమే ఆక్రొత్తహోటలుద్వారకలో ప్రవేశించాను...హోటలు బాలాపెద్దది ...చాలా అదునాతనంగా యుంది కూడా...మలవసతి సౌకర్యాలుగల రూమ్‌లు ముప్పయి యున్నాయి... రూమ్ నెం. 7లోచేరి మూడువారాలు దాటింది...సూర్యేమీలేదు...అయ్యర్ ముఖంలో రోజుకోరంగు కనబడ్తుంది.. నాకుమాత్రం ఆత్మవిశ్వాసం బలంగానే యుంది.

ఒకనాటిరాత్రి రెండుగంటలవరకూ మతంక్లబ్‌లో గిరీశంతో కాలంగడిపాను సంపాదన కొంచెం డల్ అయింది... నాకు ఇరవై అయిదు రూపాయలే పెర్సంటేజిగా వచ్చింది ... గిరీశాన్ని వాడింటిదగ్గర విడిచి ఊరూరోమని కాళ్ళీడ్చుకుంటూ కోడికూసేవేళకు ద్వారకనుచేరేసరికి నావళ్లు ఝుల్లుమనింది... గుండె గుబేలుమంది ... హోటలులో అడుగుపెడ్తుండగా పోలీసులు నన్ను అటకాయించారు ... నేను గతుక్కుపోయి, నిర్ఘాంతపోయాను..ద్వారకను పోలీసులు చుట్టుముట్టి లాడ్జింగురూములన్నీ గాలిస్తున్నారు ... ప్రొవిజనల్ తోసహా మరికొందరిని అరెస్టుచేసి వ్యాన్‌లో తోలుకుపోయారు...నేనూ ఒక లాడ్జర్‌నని చెప్పగా, పోలీసులు నా పడవనెంబరుగదిని తెరపించి అంతా శోధించారు...విశేషమేమిటిని వాళ్ళనే విచారించగా, క్రితం రాత్రి రూమ్ నెం. 21లో దారుణహత్య జరిగిందనీ; అహత్యకూ హోటల్ యజమానికీ సంబంధమున్నట్లుగా కొన్ని ఆధారాలు దొరికాయనీ, అతడియింటిని 'సెర్చ్' చేస్తే కొన్ని దొంగనోట్లుకూడా దొరికాయనీ పోలీసులు చెప్పారు...పోలీసులు నన్ను వెంటనే హోటలుకు ఖాళీ చేయమన్నారు...ద్వారకను మూసివేసి సీలువేశారు...నాకళ్ళల్లోనుండి రెండు బొట్లువచ్చాయి...అని ఆనందబాష్పాలని యెవరికి తెలుసు...

మద్రాసుహోటలుకు పోయినగిరాకీ మరల వచ్చేసింది...అయ్యరు మాట తప్పలేదు...పైగాఅయిదువేలూయిచ్చేశాడు...కాని, నేనెప్పుడైనా కాఫీకని ఆహోటలుకువెళ్ళితే, నన్నుచూచిగ అయ్యరు చటుక్కునలేచి, నాకేబులో అయిదురూపాయలైనా క్రిక్కి మరో హోటలుకు పొమ్మనిప్రేల్లాడుతాడు... నాకు అలివేసేది...పూర్ అయ్యరీ అనుకొని అతడి కోర్కెను మన్నించేవాణ్ణి."

శాంతమ్మ కాఫీ ఫలహారాలు తెచ్చింది...కాఫీగా ముగించాను...రవి నిద్రనుండి లేచాడు ... దామోదరం పాడతో కాస్సేపు ముచ్చటలాడి స్వీయ రథాలాపన కొనసాగించాడు...

"ఎలక్షన్లువచ్చాయి...అన్ని పార్టీల తరపున ప్రచారాలు జోరు జోరుగా సాగిపోతున్నాయి...గోడలూ, రోడ్లూ ఎన్నికల గుర్తులతో, నినాదాల వ్రాతలతో ఖరాబైపోయాయి...ప్రచారాల ఆర్భాటాలు ఇంతా అంతా కాదు... నా వ్యాపకం సాదే...నా పార్టీలతోనే నాకు సరిపోతుంది...నా ఆఫీసుకూడా పెరిగింది. ఒక తెనుగు లైపురైటరును కొన్నాను...ఒక స్టెనోగ్రాఫర్‌ను చేసుకున్నాను...చేతినిండా ఊపిరిసలుపని పని...ఆఫీసుప్రక్కనే ఒకఇల్లు అద్దెకు తీసుకున్నాను...శాంతను, రవిని తీసుకు వచ్చాను...అల్లా రోజులు గడిచిపోతూంటే ఒకరోజు ఉదయమే పదోకాడు వచ్చి ఇంటిముందు ఆగినట్లయింది... శాంత నన్ను నిద్రనుండి లేపింది...కళ్లు నలుపుకుంటూ తలుపుతెరిచి చూస్తే, ఇంకేముంది? మద్రాసు అయ్యరూ, మరో ఖద్దరు గుడ్డల ఆసామీ కారులోనుండి దిగుతున్నారు...వాళ్ళను లోనికిరమ్మనమని, నేను ముఖం కడుక్కొని కాఫీ పుచ్చుకొని, విశేషమేమిటని అయ్యరను అడిగా...

"మీరు పాపమేట వెంకయ్యగారు... శానా దొడ్డ వ్రాయిదు...శాసంక్షేమ్ పైదయ్యాలదిబ్బకు కాంట్రాక్టు టిక్కెట్టు వచ్చింది...గ్రేగోలుపాడు చౌదరిగారు కూడా స్వతంత్రపార్టీ టికెట్టుపై పోటీ చేస్తున్నారు...ఆయన కండిడేట్లు, పలుకుబడి శానీ...దండిగా అప్పుచేస్తున్నాడు అదియాక్కే మన వెంకయ్య గెలవడనే భయంపేసి అర్కుడుకు తీసుకు చక్కా వచ్చాను" అని మూడు ముక్కల్లో తేల్చివేశాడు...

"అందుకు నేనేం చేయాలి?"

"అద్యో...శానా చేయాలి...తమ సంగతి అంతా చెప్పేశాను..." మీరు చౌదరితరపున పనిచేయాలి...అంతే"

"చేస్తాను...చేస్తే?"

"నౌకరీ గెలిస్తే"

"గెలిస్తే...ఎంత?"

"పే అయిదువేలు యిస్తాం"

"అబ్బే అంత చాలాచిన్నది"

"అయితే తమరే శలవివ్వాలి" అని వెంకయ్యనసిగాడు.

"చూడు అయ్యర్! మనం చౌదరీ తరపున ప్రచారం చేశామా. వాడు ఓడిపోవడం వెంకయ్య గెలవడం ముమ్మాటికీ నిజం...అందులోనూ ఎలక్షనులో నిలబడ్డది ఇద్దరేగనుక, దానికి సందేహం లేదు...మామూలుగా అయితే మీ ప్రచారానికి కనీసం ఒకలక్ష అయినా ఖర్చుచేయాలిగా! ఇప్పుడంత అవసరం ఉందదు...ఖర్చులను సగానికి తగ్గించుకోవచ్చు...కాబట్టి నాకు ఇరవై వేలు కావాలి" అని ఖచ్చితంగా చెప్పేశాను.. వెంకయ్యా, అయ్యరూ లైటుకుపోయి, గుసగుసలాడుకొని వచ్చారు...

"సార్...ఇరవై కానా పెద్దది... పది అయితే"

"నాకు అక్కర్లేదు...అసలు తీరిక లేదు...మీరు వెళ్ళొచ్చు" అని నేను కసిరేసరికి, వాళ్ళిద్దరూ ఉలిక్కిపడి, నీరుకారి పోయినట్లు ఒకరి ముఖాలు ఒకరు చూచుకొని, వెంకయ్య నా రెండుచేతులూ పట్టుకొని-

"నమమాట కాదనలేం లెండి, మరి ఎలక్షను రిజల్టువచ్చాక డబ్బు అంతా ఇచ్చేస్తాను" అని బతిమాలాడు...

"ఈ లేరానికి మీరు ఒప్పుకుంటే అడ్వాన్సు యివ్వాలి" అన్నాను...

"సాయంకాలం అయిదువేలు అడ్వాన్సుగా యిస్తాం...మిగతాదుడ్డు రిజల్టు వచ్చినాక యిస్తాం" అని అయ్యరు చెప్పాడు...

"వచ్చేనెల 24వ తారీఖుకే రిజల్టు తెలుస్తుందికదా ఇరవై అయిదుఉదయంలోగా డబ్బు పూర్తిగాయిచ్చేయాలి.. తెలుసా?" అన్నాను...అందుకు అంగీకారంగా తలలూపుతూ యిద్దరూ వెళ్ళిపోయారు. సాయంకాలం మాటతప్పకుండా వెంకయ్య అయిదువేలూపట్టుకు వచ్చాడు... "నేను తీసుకుంటూ" రేపటి నుండే చౌదరి తరపున ప్రచారంప్రారంభం" అన్నాను. "అంతా తమ దయ" అని చౌదరీ వెళ్ళిపోయాడు.

మిగతా పనులన్నీ కట్టిబెట్టి చౌదరి తరపున ప్రచారం మొదలుపెట్టాను... నిద్రాహారాలు లేకుండా రేయింబవళ్లు నిర్విశ్రాంతంగా ప్రచారం చేస్తున్నాను.. ఆయన పిలవకనే నా అంతట నేను చౌదరీతరపున ప్రచారం చేయడం, చౌదరికి చాలా ఆనందాశ్చర్యాలను కలిగించక పోలేదు...నన్ను ఆఫీసులోనే సమక్షం పెట్టమని ప్రతిమలాడి బలవంతం చేశాడు...నేనూ కాదనలేకపోయాను...నాకు అన్ని వసతిసౌకర్యాలనూ కలుగజేశాడు...రెండు రోజుల కొకసారికూడా ఇంటికి వెళ్ళలేకపోయాను!ప్రచారంతారాస్థాయినందుకుంది...నాకృషిపై చౌదరికి సంతృప్తి విశ్వాసం కలిగింది! నాను తప్పక నెగ్గుతానే ధీమాకూడా కలిగింది!

ఎలక్షన్లు వచ్చాయి... పోలింగు ముమ్మరంగానే జరిగింది...ఓట్లులెక్కింపు మొదలయింది...సాయంకాలం వరకూ చౌదరిదే పైచేయిగా యుంది...కాని అకస్మాత్తుగా ఆఖరి ఆరు పల్లెలలో మా వెంకయ్యకు ఓట్లు బాగావచ్చాయి. అందుకు రెండువందల వోట్ల మెజారిటీతో వెంకయ్య గెలిచాడు! చౌదరి ఓడిపోయినా ఆ మాత్రం వోట్లయినా తనకు వచ్చినందుకు ఒక రకంగా సంతోషించాడు ... అందుకు కారణం నన్ను అభినందించి ఎన్నికల్లో పాడినతీపును నాకు ప్రెజంటుచేశాడు పాపం చౌదరీ! అనుకొని ఇంటికి ఆనందంగా చేరుకున్నాను...నా వెనుకనే అయ్యరూ వచ్చి మిగతాసొమ్ము యిచ్చి నేను కృతజ్ఞత తెలిపాడు...నేను ఆ డబ్బుతో రాజమండ్రిలో శాంతకోసం ఇల్లు కొన్నాను" అని ముగించి, "ఇదంతా శాంత అదృష్టం అన్నాడు"

"కాదు...రవి అదృష్టం"అని శాంత అంటుంది.

"అదేదీ కాదురా! నీవు అదృష్ట పుట్టజాతకుడవు" అని నేనసేసరికి వాళ్ళంతా కడుపు చెక్కలయ్యేట్లు నవ్వుతున్నారు.

నారీహృదయం

"అమ్మాయి, శారదా నీకేదో టెలిగ్రాం వచ్చిందమ్మా..." అంటూ రేడియోగ్రాం ముందు కూర్చొని 'గైడ్'లోని సొంగ్సువింటున్న కూతురి వద్దకు వచ్చి టెలిగ్రాం అందిచ్చారు మాధవయ్యగారు.

తండ్రి చేతులోని టెలిగ్రాం తీసుకొని, కవరుచించి ఆత్రంగా చదివింది శారద.

"ఫ్లాట్టు టై నెట్టు ట్రైస్...రాజు" టెలిగ్రాం తండ్రిచేతి కందిచ్చి, నిస్తత్తువగా వెనక్కు వాలింది కుర్చీలో శారద.

"అల్లుడి దగ్గర్నుంచి లాసుంది టెలిగ్రాం. పండక్కని తరంటటాచే నిన్ను పంపించి. పండగ ఇంకా రెండు రోజులుండనగానే ఏమిటమ్మా ఈ టెలిగ్రాం...?"

"నాకు అదే అర్థమయంగా ఉందిరా నాన్న..."

కవరుమీద అడ్రసు చూచింది. నిశ్చయంగా ఆ టెలిగ్రాం తనకే...తను పంగడరోజు ఉదయం వస్తానని చేతిలో చేయిసేసి చెప్పి, స్టేషనుదాకావచ్చి తనకు 'నాకు సెంచాఫీ ఇచ్చిన రాజేనా ఈ టెలిగ్రాం ఇచ్చింది...!? ఏమిటో ఈ మగవాళ్ళు వాళ్ళమన స్తత్వాలు...

"అమ్మా, శారదా, నీకు అల్లుడికి మనస్పర్థ లేమిరాలేదు కదా?..."

"ఛ...ఛ...అటువంటి దేం లేదు నాన్న...వారంతట వారే నన్ను పంపించి తమ పండగరోజు ఉదయం వస్తానని కూడా మాటిచ్చారు కూడా...

"అయితే తమరే శలవివ్వాలి" అని వెంకయ్యనసిగాడు.

"చూడు అయ్యర్! మనం చౌదరీ తరపున ప్రచారం చేశామా. వాడు ఓడిపోవడం వెంకయ్య గెలవడం ముమ్మాటికీ నిజం...అందులోనూ ఎలక్షనులో నిలబడ్డది ఇద్దరేగనుక, దానికి సందేహం లేదు...మామూలుగా అయితే మీ ప్రచారానికి కనీసం ఒకలక్ష అయినా ఖర్చుచేయాలిగా! ఇప్పుడంత అవసరం ఉందదు...ఖర్చులను సగానికి తగ్గించుకోవచ్చు...కాబట్టి నాకు ఇరవై వేలు కావాలి" అని ఖచ్చితంగా చెప్పేశాను.. వెంకయ్యా, అయ్యరూ లైటుకుపోయి, గుసగుసలాడుకొని వచ్చారు...

"సార్...ఇరవై కానా పెద్దది... పది అయితే"

"నాకు అక్కర్లేదు...అసలు తీరిక లేదు...మీరు వెళ్ళొచ్చు" అని నేను కసిరేసరికి, వాళ్ళిద్దరూ ఉలిక్కిపడి, నీరుకారి పోయినట్లు ఒకరి ముఖాలు ఒకరు చూచుకొని, వెంకయ్య నా రెండుచేతులూ పట్టుకొని-

"నమమాట కాదనలేం లెండి, మరి ఎలక్షను రిజల్టువచ్చాక డబ్బు అంతా ఇచ్చేస్తాను" అని బతిమాలాడు...

"ఈ లేరానికి మీరు ఒప్పుకుంటే అడ్వాన్సు యివ్వాలి" అన్నాను...

"సాయంకాలం అయిదువేలు అడ్వాన్సుగా యిస్తాం...మిగతాదుడ్డు రిజల్టు వచ్చినాక యిస్తాం" అని అయ్యరు చెప్పాడు...

"వచ్చేనెల 24వ తారీఖుకే రిజల్టు తెలుస్తుందికదా ఇరవై అయిదుఉదయంలోగా డబ్బు పూర్తిగాయిచ్చేయాలి.. తెలుసా?" అన్నాను...అందుకు అంగీకారంగా తలలూపుతూ యిద్దరూ వెళ్ళిపోయారు. సాయంకాలం మాటతప్పకుండా వెంకయ్య అయిదువేలూపట్టుకు వచ్చాడు... "నేను తీసుకుంటూ" రేపటి నుండే చౌదరి తరపున ప్రచారంప్రారంభం" అన్నాను. "అంతా తమ దయ" అని చౌదరీ వెళ్ళిపోయాడు.

మిగతా పనులన్నీ కట్టిబెట్టి చౌదరి తరపున ప్రచారం మొదలుపెట్టాను... నిద్రాహారాలు లేకుండా రేయింబవళ్లు నిర్విశ్రాంతంగా ప్రచారం చేస్తున్నాను.. ఆయన పిలవకనే నా అంతట నేను చౌదరీతరపున ప్రచారం చేయడం, చౌదరికి చాలా ఆనందాశ్చర్యాలను కలిగించక పోలేదు...నన్ను ఆఫీసులోనే సమక్షం పెట్టమని ప్రతిమలాడి బలవంతం చేశాడు...నేనూ కాదనలేకపోయాను...నాకు అన్ని వసతిసౌకర్యాలనూ కలుగజేశాడు...రెండు రోజుల కొకసారికూడా ఇంటికి వెళ్ళలేకపోయాను!ప్రచారంతారాస్థాయినందుకుంది...నాకృషిపై చౌదరికి సంతృప్తి విశ్వాసం కలిగింది! నాను తప్పక నెగ్గుతానే ధీమాకూడా కలిగింది!

ఎలక్షన్లు వచ్చాయి... పోలింగు ముమ్మరంగానే జరిగింది...ఓట్లులెక్కింపు మొదలయింది...సాయంకాలం వరకూ చౌదరిదే పైచేయిగా యుంది...కాని అకస్మాత్తుగా ఆఖరి ఆరు పల్లెలలో మా వెంకయ్యకు ఓట్లు బాగావచ్చాయి. అందుకు రెండువందల వోట్ల మెజారిటీతో వెంకయ్య గెలిచాడు! చౌదరి ఓడిపోయినా ఆ మాత్రం వోట్లయినా తనకు వచ్చినందుకు ఒకరకంగా సంతోషించాడు ... అందుకు కారణం నన్ను అభినందించి ఎన్నికల్లో పాడినతీపును నాకు ప్రెజంటుచేశాడు పాపం చౌదరీ! అనుకొని ఇంటికి ఆనందంగా చేరుకున్నాను...నా వెనుకనే అయ్యరూ వచ్చి మిగతాసొమ్ము యిచ్చి నేను కృతజ్ఞత తెలిపాడు...నేను ఆ డబ్బుతో రాజమండ్రిలో శాంతకోసం ఇల్లు కొన్నాను" అని ముగించి, "ఇదంతా శాంత అదృష్టం అన్నాడు"

"కాదు...రవి అదృష్టం"అని శాంత అంటుంది.

"అదేదీ కాదురా! నీవు అదృష్ట పుట్టజాతకుడవు" అని నేనసేసరికి వాళ్ళంతా కడుపు చెక్కలయ్యేట్లు నవ్వుతున్నారు.

ఏ. లీల

లుందనగానే ఏమిటమ్మా ఈ టెలిగ్రాం...?"

"నాకు అదే అర్థమయంగా ఉందిరా నాన్న..."

కవరుమీద అడ్రసు చూచింది. నిశ్చయంగా ఆ టెలిగ్రాం తనకే...తను పంగడరోజు ఉదయం వస్తానని చేతిలో చేయిసేసి చెప్పి, స్టేషనుదాకావచ్చి తనకు 'నాకు సెంచాఫీ ఇచ్చిన రాజేనా ఈ టెలిగ్రాం ఇచ్చింది...!? ఏమిటో ఈ మగవాళ్ళు వాళ్ళమన స్తత్వాలు...

"అమ్మా, శారదా, నీకు అల్లుడికి మనస్పర్థ లేమిరాలేదు కదా?..."

"ఛ...ఛ...అటువంటి దేం లేదు నాన్న...వారంతట వారే నన్ను పంపించి తమ పండగరోజు ఉదయం వస్తానని కూడా మాటిచ్చారు కూడా...

"అయితే తమరే శలవివ్వాలి" అని వెంకయ్యనసిగాడు.

"చూడు అయ్యర్! మనం చౌదరీ తరపున ప్రచారం చేశామా. వాడు ఓడిపోవడం వెంకయ్య గెలవడం ముమ్మాటికీ నిజం...అందులోనూ ఎలక్షనులో నిలబడ్డది ఇద్దరేగనుక, దానికి సందేహం లేదు...మామూలుగా అయితే మీ ప్రచారానికి కనీసం ఒకలక్ష అయినా ఖర్చుచేయాలిగా! ఇప్పుడంత అవసరం ఉందదు...ఖర్చులను సగానికి తగ్గించుకోవచ్చు...కాబట్టి నాకు ఇరవై వేలు కావాలి" అని ఖచ్చితంగా చెప్పేశాను.. వెంకయ్యా, అయ్యరూ లైటుకుపోయి, గుసగుసలాడుకొని వచ్చారు...

"సార్...ఇరవై కానా పెద్దది... పది అయితే"

"నాకు అక్కర్లేదు...అసలు తీరిక లేదు...మీరు వెళ్ళొచ్చు" అని నేను కసిరేసరికి, వాళ్ళిద్దరూ ఉలిక్కిపడి, నీరుకారి పోయినట్లు ఒకరి ముఖాలు ఒకరు చూచుకొని, వెంకయ్య నా రెండుచేతులూ పట్టుకొని-

"నమమాట కాదనలేం లెండి, మరి ఎలక్షను రిజల్టువచ్చాక డబ్బు అంతా ఇచ్చేస్తాను" అని బతిమాలాడు...

"ఈ లేరానికి మీరు ఒప్పుకుంటే అడ్వాన్సు యివ్వాలి" అన్నాను...

"సాయంకాలం అయిదువేలు అడ్వాన్సుగా యిస్తాం...మిగతాదుడ్డు రిజల్టు వచ్చినాక యిస్తాం" అని అయ్యరు చెప్పాడు...

"వచ్చేనెల 24వ తారీఖుకే రిజల్టు తెలుస్తుందికదా ఇరవై అయిదుఉదయంలోగా డబ్బు పూర్తిగాయిచ్చేయాలి.. తెలుసా?" అన్నాను...అందుకు అంగీకారంగ

చిత్రభూమి

సత్యజిత్‌రాయ్ సారథ్యంతో తొలివిదేశ చిత్రం "ఏలియన్"

చలన చిత్రాలలో వాస్తవికతను కళాత్మకంగా చూపడంలో సాటిలేని వారని ప్రపంచఖ్యాతి నార్జించిన బెంగాలీ దర్శకుడు సత్యజిత్‌రాయ్ "ది అలైన్" అనే చిత్రానికి దర్శకత్వం వహించడానికి ఒప్పుకోవడం ఒకవిధంగా ఆశ్చర్యకరమైన విషయమనే చెప్పాలి. "ది ఏలియన్" సాంఘికమూ కాదు, పౌరాణికమూకాదు. శాస్త్ర పరిశోధనలు, అంతరిక్ష పరిశోధనలు చూపేదీ కాదు, జానపదమూకాదు, వీటన్నిటినీ కలిపితే అలైన్ కథ అవుతుంది.

బెంగాల్‌లోని ఒక పల్లెటూరులో ఒక రోదసీనౌక వచ్చి దిగుతుంది. ఆ తర్వాత ఏం జరుగుతుందో ఈచిత్రంలో చూపుతారు. ఈరోదసీ నౌకను దేవాలయంగా భావించి ఒక మర్వాడీ అజాధికారి దాని పునరుద్ధరణ కార్యక్రమం చేపడతాడు.

సత్యజిత్‌రాయ్ మొదట ఈచిత్రానికి స్క్రిప్ట్ వ్రాయడం రోదసీ, విజ్ఞాన శాస్త్ర గ్రంథాల రచనలో సిద్ధహస్తుడైన ఆర్థర్ క్లార్క్ సహాయం పొందాలనుకున్నారు. కాని తర్వాత ఈచిత్రానికి క్లార్క్‌వంటి నిపుణుని సలహాలు అవసరం లేదని నిర్ణయించారు. ఇప్పుడు ఆయన స్క్రిప్టును సిద్ధపరచారు కూడా సిలోన్‌కు చెందిన మైకెల్ విల్సన్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. పీటర్ సెల్లర్స్ మార్వాడీగా నటిస్తారు. ఇంకా ఇతర నటీనటుల నిర్ణయం కాలేదు.

* * *

గులో "అనుపమ"

ఉత్కృష్ట ప్రశంసలందుకున్న హిందీ చిత్రం "అనుపమ"ను రాజశ్రీ పిక్చర్స్‌వారు తెలుగుభాషలో పునర్నిర్మిస్తున్నారు. ఈ చిత్రంలో కె. ఆర్. విజయ, దేవన్ ముఖ్యభూమికలు నిర్వహిస్తున్నారు. డిసెంబర్‌లో ఈ చిత్రం ప్రారంభించి ఇది విడుదలైన తరువాత తెలుగు చిత్రాన్ని నిర్మిస్తారు.

* * *

మన్‌కిజీత్‌కు ఆదుర్తి దర్శకత్వం

అజంతా ఆర్టువారు హిందీలో ఈస్టుమన్ కలర్‌లో నిర్మిస్తున్న "మన్‌కిజీత్" "చిత్రం కుమారిసెన్" అనే తమిళ చిత్రానికి అనుసరణ ఈచిత్రంలో సోమ్‌దత్ (మునీర్‌దత్ సోదరుడు) లీనా చందా హార్కర్, విజోద్ ఖన్నా, తెలుగునటి సంధ్యారాణి నటిస్తున్నారు.

పాతనటులలో ఓమ్‌ప్రకాశ్, రాజేంద్రనాథ్, ముక్రి, నానాపల్సికర్ అన్వర్‌హుసేన్, అచలావర్మ్‌దేవ్ ముఖ్యులు. ఆదుర్తి సుబ్బారావు దర్శకుడు.

* * *

"తల్లిలేని పిల్లలు" షూటింగ్ తిరిగి ప్రారంభం

మురుగ ఫిలిమ్స్‌వారి "తల్లిలేని పిల్లలు" చిత్రం షూటింగ్ కార్యక్రమం చాలాకాలం తర్వాత శారదా స్టూడియోలో తిరిగి ప్రారంభమైనది. ఈ చిత్రంలో కాంతారావు, రాజసులోచన కృష్ణకుమారి, సూర్యకాంతం, రామకృష్ణ విజయలలిత, చలం, హేమలత, నటిస్తున్నారు. విద్వాన్ కణ్వశ్రీ కథ మాటలు వ్రాశారు. గోపీనాథ్ దర్శకుడు ఘంటసాల సంగీత దర్శకుడు.

మధుపిక్చర్స్ చిత్రానికి మూడుపాటలు సిద్ధం

మధుపిక్చర్స్‌వారు శ్రీసారథీ స్టూడియోస్‌లో నిర్మిస్తున్న సాంఘిక చిత్రానికి ఇంతవరకు మూడుపాటల రికార్డింగ్ పూర్తయినది. మనోలపాడిన వీణ పాట చాలా బాగున్నదని మారెళ్ళ రంగారావు వీణ చాలా చక్కగా వాయించారని విన్నవారు చెబుతున్నారు. ఆరుద్ర వ్రాసిన పాటను చిత్రంలో జానకి, కాంచన పాడుతారు. సి. నారాయణరెడ్డి వ్రాసిన మరో పాటను సుశీల, జానకి, వసంత కలసి పాడారు. ఈ పాటను విజయనిర్మల, గీతాంజలి, విజయశ్రీ, కనకదుర్గలపై చిత్రీకరిస్తారు. మూడవది ఘంటసాల పాడిన నేపథ్యగీతం.

* * *

మేజర్ చంద్రకాంత్‌గా ఎన్. వి. రంగారావు

విజయభట్ మూవీస్ వారు తెలుగులో నిర్మిస్తున్న మేజర్ చంద్రకాంత్ చిత్రంలో ఎన్. వి. రంగారావు మేజరుగా నటిస్తున్నారు. ఐ. ఎన్. మూర్తి దీనికి దర్శకత్వం వహిస్తారు. కె. బాలచందర్ తమిళ చిత్రం ఆధారంగా నిర్మిస్తున్న ఈ చిత్రానికి పాలగుమ్మి పద్మరాజు సంభాషణలు వ్రాశారు.

* * *

ఘెరావోపై డాక్యుమెంటరీ

సుప్రసిద్ధ హిందీ చలనచిత్ర నిర్మాత తారాచంద్ బరోజాత్య "ఘెరావో"పై డాక్యుమెంటరీ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.

ఈ డాక్యుమెంటరీలో కొన్ని ఘెరావ్‌లను చూపడమే కాకుండా ఈ ఉద్యమంపై పలువురు రాజకీయ నాయకుల అభిప్రాయాలను వినిపిస్తారు.

మూడు భాగాలలో ప్రదర్శించే ఈ డాక్యుమెంటరీ ప్రదర్శన కాలం 30 నిమిషాలు ఉంటుంది.

* * *

నిశిరాత్రి 12 గంటలకు షూటింగ్‌పూర్తి

ప్రేమా మూవీస్‌వారి "నిశిరాత్రి 12 గంటలకు" చిత్రం షూటింగ్ పనిపూర్తయినది. కె.వి.ఆర్. ఆచార్య ఈచిత్రానికి కథ, సంభాషణలు వ్రాయడమే కాకుండా, దర్శకత్వంకూడా వహించారు. ఈచిత్రంలో కాంతారావు, రాజశ్రీ, రామ్‌మోహన్, రామకృష్ణ, సుకన్య, వాణిశ్రీ నటించారు.

* * *

నాలుగు భాషలలో ఆటవిక చిత్రం

నీలా ప్రొడక్షన్స్. దర్శక, నిర్మాత పి. సుబ్రహ్మణ్యం హిందీ, తెలుగు, తమిళం, మళయాళ భాషలలో ఒక ఆటవిక చిత్రాన్ని నిర్మిస్తున్నారు.

* * *

హిందీలో జీవన్మృత్యు

"జీవన్మృత్యు" అనే బెంగాలీ చిత్రం ఆధారంగా హిందీలో తారాచంద్ బరోజాత్యా రంగులలో భారీ యెత్తున చిత్రం నిర్మిస్తున్నారు.

చంద్రమోహన్‌కు కొత్త పాత్రలు

బి. ఎస్. రెడ్డి చిత్రం "రంగుల రాట్నం"లో మంచి పేరు తెచ్చుకున్న యువనటుడు చంద్రమోహన్ ఇతర నిర్మాతల చిత్రాలలో నటించడానికి వాహినీ సంస్థవారు అంగీకరించారు. ఇప్పుడు ఆయన శ్రీ ప్రొడక్షన్స్‌వారి "మరపురాని కథ"లో నటిస్తున్నాడు. కొత్త సంస్థకోసం వ్రత్యగాత్మ నిర్మించనున్న చిత్రంలో కూడా చంద్రమోహన్ నటిస్తాడు. మధు పిక్చర్స్‌వారి సాంఘిక చిత్రంలో కూడా ఆయన ఒక పాత్ర నిర్వహిస్తున్నాడు. తమిళచిత్రం "మేజర్ చంద్రకాంత్" ఆధారంగా తెలుగులో విజయభట్ మూవీస్ వారు బి. ఏ. సుబ్బారావు దర్శకత్వంలో తయారవుతున్న శ్రీదేవివారి మరో చిత్రంలో కూడా ఆయన నటిస్తున్నారు

* * *

హీరోగా ప్రాణ్

హిందీ నిరీరంగంలో విలన్‌గా సుప్రసిద్ధుడైన ప్రాణ్ "తీన్ చెహ్రే" చిత్రంలోతొలిసారిగా తమాజ ప్రత్యక్షన హీరోగా నటిస్తున్నారు. ప్రాణ్ నట జీవితంలో ఇదిచాలా గొప్పమార్పు.

ఈ చిత్రంలో ప్రాణ్ మూడు పాత్రలు నిర్వహిస్తాడు. ఒక భారతీయుడుగా, ఆయన కు మారుడుగా, ఆయనకు ఒక ఆంగ్లవనితతో కలిగిన ఆంగ్లో ఇండియన్ కు మారుడుగా ప్రాణ్ నటిస్తున్నాడు.

సుమారు నలభై సంవత్సరాల క్రితం లాహోర్‌లో నిర్మించిన ఒక చిత్రంలో ప్రాణ్ హీరోగా నటించాడు.

"మూసపోత విలన్ పాత్రలు ధరించి నాకు విసుగుపుట్టింది. ఆ పాత్రలను తప్పించుకోవాలన్నదే నా కోరిక. ఆ కోరిక ఫలించే సమయం వచ్చిందనే నేను భావిస్తున్నాను" అని ప్రాణ్ అన్నారు.

ప్రాణ్ ఇంతవరకు 175చిత్రాలలో నటించాడు. మరో పదింటిలో ఇప్పుడు నటిస్తున్నాడు.

* * *

మహమూద్ చిత్రంలో అన్ని భాషలకు చెందిన హాస్య నటులు

హిందీ హాస్యనటుడు మహమూద్ తన స్వంత జేసర్ క్రింద నిర్మిస్తున్న "పడోసి" చిత్రంలో ప్రత్యేక సన్నివేశంలో పాల్గొనడానికి హిందీ, బెంగాలీ, మరాఠీ, మలయాళం, తెలుగు, కన్నడ సినీరంగాలకు చెందిన ప్రముఖ హాస్య నటులను ఆహ్వానించారు. అతిథులుగా కొందరు, జ్యూండ్ వాద్యగాళ్లుగా కొందరు తెరమీద కనిపిస్తారు.

ఈచిత్రంలో సాయిరాబాను, సునిల్ దత్తు ముఖ్య భూమికలను నిర్వహిస్తున్నారు. అయితే దక్షిణ దేశానికి చెందిన నాట్యాచార్యుడుగా నటిస్తున్న మహమూద్‌తో సాయిరా కెళ్ళి అవుతుంది. కిశోర్‌కుమార్, సుందర్, ముక్రి తదితరులుకూడా ఈ చిత్రంలో ముఖ్య పాత్రలు నిర్వహిస్తున్నారు. జ్యోతి స్వరూప్ దర్శకత్వం వహించే ఈచిత్రానికి శంకర్, జైకిషన్ సంగీత దర్శకులు. పాటలు హస్రత్ జైపూరీ వ్రాశారు. ఈచిత్రంలో నాలుగింట మూడు భాగాలు మద్రాసులోను తక్కినభాగం బొంబాయిలోను చిత్రీకరిస్తారు.

* * *

"మరపురానికథ" వచ్చేవారం విడుదల

పలుపులు కొత్త నటీనటులతో శ్రీ ప్రొడక్షన్స్‌వారు నిర్మించిన "మరపురానికథ" బహుశా వచ్చేవారం విడుదలవుతుంది.

ఈ చిత్రంలో చంద్రమోహన్, కాంచన, వాణిశ్రీ, సంధ్యారాణి మొదలగువారు నటిస్తున్నారు.

సినిమా డైరీ

నటరాజ్	—	భామా విజయం
కమల్	—	భామా విజయం
అంజలి	—	దేవుని గెలిచిన మానవుడు
రాజేశ్వర్	—	(శ్రీకృష్ణమహిమ
బసంత్	—	ఇంటిదొంగలు
అలంకార్	—	సాక్షి
జిల్టాడ్	—	సాక్షి
దీపక్	—	దేవుని గెలిచిన మానవుడు
నాగర్	—	శ్రీశ్రీశ్రీమర్యాద రామన్న
ప్రభాత్	—	శ్రీకృష్ణమహిమ
పార్వతీజ	—	గురుదేవుడు
రాయల్	—	గురుదేవుడు
మదర్‌పాలం	—	ఆపరేషన్ కౌంటర్ స్పై
పాత్రాస్	—	బ్లాక్ సైట్ కిల్లర్స్
నవరంగ్	—	మేఘంరాజా
అజంతా	—	ఎనిమీ ఇన్ బాగ్దాద్
తిరిక్షి	—	పోలీస్
ప్రకాశ్	—	పోలీస్
మినెర్వా	—	చంపక్ కావలే నా
జమరుద్	—	బహుబాగేగం
చిత్రాణి	—	బహుబాగేగం
ప్లాజా	—	జూడిత్
ఎంపిస్		007 విత్‌లవ్
టివోలి		కిడ్నాప్
డ్రీమ్‌ల్యాండ్	—	ఎంటర్‌టైనర్ వార్ ఫ్రంట్
లైట్‌హౌస్	—	కమనెట్టెంబర్
అశోక	—	ఎనిమిదవ బాగ్దాద్

హాలెండ్ యువజనుల సంఘ సేవాసక్తి

డచ్ యువకుడు 21 వ యేడు పైబడగానే మేజర్ అవుతాడు. గణనీయుడై సవోరుడిగా హక్కుల్ని పొందుతాడు. అయితే 30వ జన్మదినోత్సవం జరుపుకునేంతవరకూ తల్లిదండ్రులు అనుమతి లేనిదే పెళ్ళిచేసుకోటానికి వీలు లేదు. డచ్ జనాభాలోని యువజనులందరు ఏదో ఒక సంఘంలో సభ్యులై ఉండటం జరుగుతుంది, ఒకనాడు విభిన్న ఆదర్శాలతో వెలసిన ఈ సంఘాలన్నీ. యుద్ధం నేర్పిన గుణపాఠంతో యువజన మండలి ద్వారా సమైక్యతను సాధించి. మానవ సేవకు పూనుకున్నాయి.]

డచ్ జనాభాలో 8 శాతం 15-19 వయస్సులోఉన్న యువకులు. అంటే మొత్తం 125 లక్షల మంది యువకులున్నారన్నమాట. జనాభాలో నిమొత్తం పురుషుల్లో 8 శాతం, స్త్రీలలో 5 శాతం యూత్ క్లబ్స్ (యువజన సంఘాలు)లో సభ్యులు. ఈ క్లబ్స్‌ల్లో ప్రవేశానికి కనీస వయో పరిమితి 19 అయినా, డచ్ యువజనుల్లో అధిక శాతం ఏదో ఒక క్లబ్‌లో సభ్యులవటం జరుగుతుంది.

యువజనుల్లో అత్యధిక శాతం క్రీడా సంఘాల్లో సభ్యులు. నెదర్లాండ్స్ వారికి ఫుట్ బాల్ క్రీడ అంటే ఎంతో అభిమానం. అయినా ఫుట్‌బాల్ సంఘాల్లో యువజన సభ్యులకంటే వయోజన సభ్యులు మూడు రెట్లు అధికంగా ఉన్నారు. ఇక వ్యాయామ క్రీడా సంఘాల్లో యువజన సభ్యులే అధికం, మొత్తం 340,000 సభ్యుల్లో 277,800 మంది యువజనులు. ఇక ఈత, తదితర జలక్రీడలు గూడా యువజనులను విశేషంగా ఆకర్షించుతున్నాయి. జలక్రీడా సంఘాల్లోని 78,100 సభ్యుల్లో 60,700 మంది యువజనులే మరి.

క్రీడా సంఘాలేగాక, విద్యాలయాలకు సంబంధించిన అసంఖ్యాకమైన సంఘాలు గూడా డచ్ యువజనులను విశేషంగా ఆకర్షించుతున్నాయి. సాహిత్యం, సంగీతం. అభిమానవిషయాలకు (క్రీడలకు గూడా ప్రాముఖ్యం ఇవ్వటం జరుగుతుంది) సంబంధించిన ఈ విద్యాలయ సంఘాలు జాతీయ, అంతర్జాతీయ అంతర్ పాఠశాల సమావేశాల్ని నిర్వహించటం జరుగుతున్నది.

అయితే డచ్ యువజన సంఘాలను కూర్చి చర్చించేటప్పుడు, వాటి మరో స్వరూపాన్ని తెలుసుకోవడం అవసరం. అంటే వాటి ఆదర్శరూపం, ఏ ఆదర్శాలపై అవి వెలకొల్పబడ్డాయో, ఏ ఆదర్శాలతో అవి కృషి చేస్తున్నాయో అని అన్నమాట. ఇందుకు డచ్ జాతీయ జీవితపునాదుల్ని గూర్చి, చారిత్రక అభివృద్ధిని గూర్చి తెలుసుకోవాలి. వ్యాయామ, క్రీడా సంఘాలు గానివ్వండి, విద్య, ఉల్లాస క్రీడా సంఘాలే గానివ్వండి. ఏదో సంఘాలే గానివ్వండి ఒకే ఆదర్శం. ఒకే అభిప్రాయం కలిగిన కొందరు కలసి సంఘాలుగా ఏర్పడ్డం జరిగింది. ఈ సంఘాలన్నీ మూడు ప్రముఖమైన వర్గాలుగా పేర్కొనవచ్చు. కాథలిక్, ప్రొటెస్టంట్, వాన్ డినామి నేషనల్.

ద్వితీయప్రపంచ సంగ్రామకాలంలో నెదర్లాండ్స్ ఒక్కసారి ఆక్రమణలో అయిదు సంవత్సరాలు గడపింది. ఆ సమయంలో ఈ వివిధ వర్గాల వారందరికి తాము ఒకటిగా నిలబడాలని తెలిసి వచ్చింది. దురాక్రమణ దారులను ఎదిరించాలనే వాంఛ విభిన్న తత్వాల్ని, ఆదర్శాల్ని మరచి అందరూ ఒకటిగా సమైక్యతతో నిలచేట్లు చేయగల్గింది. యుద్ధకాలంలో కేవలం నాజీలు నిర్వహించే క్లబ్‌లు తప్ప, హాలెండ్‌లోని సంఘాలు, సమితులు అన్నీ నిషేధించబడ్డాయి. అయినా డచ్ యువజనులు, వయోజనులు. రహస్య సమావేశాలు జరుపుతూ, తమ కార్యకలాపాల్ని కొనసాగించుతూ యుద్ధం నేర్పిన గుణపాఠంతో యుద్ధానంతరం వారు అన్ని సంఘాల మధ్యన సహకారం, సంఘీభావాన్ని నెలకొల్పటానికి పూనుకున్నారు. తత్ ఫలితంగా 1945 లో యువజన మండలి వెలసింది.

దేశంలోని ప్రముఖ యువజన సంఘాలన్నీ (ప్రస్తుతం వీటి సంఖ్య54) ఈ మండలికి అనుబంధంగా తమ కార్యకలాపాల్ని నిర్వహిస్తున్నాయి. జాతీయ అంతర్జాతీయ సంబంధ బాంధవ్యాల్ని పెంచుకొని వీరు మానవసేవే మాధవ సేవ అనే దీక్షతో సేవా కార్యక్రమానికి పూనుకున్నారు. ప్రపంచంలో ఏ మూల ఎవరు ఆపదలో ఉన్నా ఈ సంఘాలవారు వెంటనే సహాయ నిధులను పోగుచేయుటం, ఆపదలో ఉన్నవారికి ప్రత్యక్షంగా సేవ చేయటానికి గాను అప్పటికి యువజనులను పంపటం జరుగుతుంది. టికెట్ కొనదికీకులకు గాను సహాయనిధిని ఏర్పరచటంలోనూ ఇరాన్‌లో భూకంపానికి అహర్నిశలైన గ్రామాన్ని పునర్నిర్మించటంలోనూ ఈసంఘాలు ప్రశంసనీయమైన పాత్రను వహించాయి. 1962లో నెదర్లాండ్ రాజ దంపతులు తమ వివాహ రజతోత్సవాన్ని పురస్కరించుకుని ఈమండలి నిర్వహిస్తున్న సేవాకార్యక్రమాన్ని ఇనుమడింపజేయటానికిగాను సహాయ నిధికి కొన్ని లక్షల గిల్డర్లు విరాళ మివ్వటమే గాకుండా, మండలి కార్యకలాపాల్ని కొనసాగించడానికిగాను రెండు కేంద్రాల్ని నిర్మించటాను కొంత భూమిని గూడా దానంచేసాని.

అయితే డచ్ యువజనుల్లో శాంతి సేవకులకుతోడు, ప్రోమాప్ అనబడే విప్లవకారులు గూడా బయలుదేరారు. వీరిదంతా పెడసరివాదం, ప్రపంచంలో ఏమూల ఏం ముంచుకుపోయినా వీరు వెమవెంటనే వ్యతిరేక ప్రదర్శనలు జరుపుతారు. సమ్మెలు, సత్యాగ్రహాలు ప్రారంభిస్తారు.

రష్యాలో ఉత్తరాల ద్వారా విద్యాబోధన

ఆచార్య బొగోలుబోవ్ మాస్కోలోని అఖిల యూనియన్ ఉత్తర ప్రత్యుత్తర విద్యాబోధనా సంస్థలో పనిచేస్తున్నారు. ఉష్ణ విద్యుత్ ఇంజినీరింగులో నిపుణులు. భారత-సోవియట్ సాంస్కృతిక అదానప్రదాన కార్యక్రమం క్రింద ఆయన భారత దేశానికి వచ్చారు. భారత దేశంలో రెండు మూడు నెలలుటూరు, ఢిల్లీ విశ్వవిద్యాలయంలోనూ, మెరోయిలోని సాంకేతిక విద్యాసంస్థలోనూ ఉపన్యాసాలిస్తారు. అంతేగాక, ఉత్తర ప్రత్యుత్తరాల ద్వారా విద్యాబోధన తరగతులను ఏర్పాటుచేయడంలో ఆ సంస్థలకు సహాయం చేస్తారు.

ఉత్తర ప్రత్యుత్తరాల ద్వారా విద్యాబోధన అనేది 19వ శతాబ్దంలో ఆరంభమైంది. వివిధదేశాలలో దాదాపు ఒకేసారి ఆరంభమైందని చెప్పవచ్చు. 19వ శతాబ్దంలోనూ, 20వ శతాబ్దపు ఆరంభంలోనూ ఉత్తర ప్రత్యుత్తరాల ద్వారా జరిగే విద్యాబోధన కొన్ని ప్రత్యేక విషయాలకు మాత్రమే పరిమితమై ఉండేది. ఆ రోజులలో అది ఒక శాస్త్రీయ పద్ధతిలో జరిగేది కాదు. అభ్యుదయి భావాలుగల కొంతమంది శాస్త్రజ్ఞులు, ప్రజా సంస్థల ప్రయోజనాల వ్యాపారంగానే వుండేది.

రష్యాలో. 1917 అక్టోబరు సమాజ విప్లవం తరువాత యీ పద్ధతి విద్యాబోధన వివిధ రూపాలలో, జాగాలలో విస్తృతమైంది. సోవియట్ ప్రభుత్వం నెలకొల్పబడిన తొలిదినాల నుంచీ అన్ని రకాల విద్యాబోధన ఉచితం చేయబడింది. స్వయం విద్యాబోధనకు కావలసిన సాహిత్యం ప్రచురణ బాగా ఎక్కువైంది.

ప్రథమ సోవియట్ విద్యామంత్రి అయిన ఎన్. కె. కృప్‌స్కయా ఆధ్వర్యంలో "ఇంటిలోనే పాఠశాల" "ప్రజా విశ్వవిద్యాలయం" "మీ మిత్రుల్ని మీరే విద్యావంతులు చేసుకోండి" మొదలైన పుస్తకాలు ప్రచురింపబడ్డాయి. ఈ గ్రంథాలన్నీ ఒక పద్ధతిప్రకారం రచింపబడ్డాయి. స్వయం కృషితో విజ్ఞాన సంపదలు కావలసిన వారికి ఉపయోగకరంగా పాంఫ్లెట్లు రచింపబడ్డాయి. ఉత్తర ప్రత్యుత్తరాల ద్వారా అధ్యయనం చేయవలసిన శ్రామిక యువకులకు పగటిపూట పనిచేసే విద్యాసంస్థలు బాగా సహాయపడేవి. అనేక సాంకేతిక పాఠశాలలు, విశ్వవిద్యాలయాలు పగటి తరగతులతో పాటు సాయంకాలపు తరగతులను కూడా ఏర్పాటు చేశాయి.

తమ దేశంలో విద్యాబోధనను అభివృద్ధి చేయడానికి సోవియట్ ప్రభుత్వం ఎల్లప్పుడూ ఎక్కువ శ్రద్ధ వహిస్తుంది. సోవియట్ ప్రభుత్వం చూపే శ్రద్ధ మూలంగానే సోవియట్ యూనియన్‌లో విద్యాభ్యాసం ఎక్కువైంది. గత అర్ధ శతాబ్దంలోనూ దేశంలో అనేకపాఠశాలలు, విశ్వవిద్యాలయాలు విద్యా సంస్థమ నెలకొల్పబడ్డాయి. నేడు దేశంలో ప్రాథమిక, సెకండరీ విద్యాభ్యాసం నిర్బంధం చేయబడింది.

సోవియట్ యూనియన్‌లో వయస్సుతో నిమిత్తం లేకుండా సెకండరీ విద్యాభ్యాసాన్ని పూర్తిచేసిన పౌరులందరూ కూడ యీ సాయంకాలం పాఠశాలలోను, ఉత్తర ప్రత్యుత్తరాల తరగతులలోను చేరవచ్చు. అయితే వాటిలో జరిగే ప్రవేశ పరీక్షలలో వారు ఉత్తీర్ణులు కావలసి వుంటుంది.

ఉత్తర ప్రత్యుత్తరాల ద్వారా కొనసాగింపబడే స్పెషలైజ్డ్ సెకండరీవిద్యాబోధనలో ప్రధాన మాత్రం, విద్యార్థులు తమ ఇష్టం వచ్చిన విషయాన్ని స్వతంత్రంగానే నేర్చుకునేట్లుచేయడం విద్యార్థులు పాఠ్య పుస్తకాలను చదివి నోట్సు రాస్తారు. ఉపాధ్యాయులు వాటిని తనిఖీ చేస్తారు. లేబొరేటరీలలో ప్రయోగాలు చేయడం పరీక్షలకు కూర్చోవడం అనేవి సంవత్సరానికి ఒక సారి. రెండుసార్లు జరుగుతాయి. అందుకోసం విద్యార్థులకు 30 రోజులు సెలవు యివ్వబడుతుంది. ఈసెలవు రోజులలో వారికి సమీక్షక ఉపన్యాసాలు, అభ్యాస సిద్ధమైన తర్ఫీదు, లేబొరేటరీలలో శిక్షణ, సమిష్టి చర్చలు మొదలైనవి ఏర్పాటు చేయబడతాయి.

సోవియట్ యూనియన్‌లో ఉత్తర ప్రత్యుత్తరాల ద్వారా ఉన్నత విద్యాబోధన చేసే ప్రధాన విద్యా సంస్థ మాస్కోలోని అఖిల యూనియన్ పాలిటెక్నిక్ విద్యాసంస్థ ఈ సంస్థలో 14 రకాల విషయాలు బోధింపబడుతున్నాయి. 86 వేల మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. అదేగాక సోవియట్ యూనియన్‌లో యాభైమంది విద్యాసంస్థలు ఇంకా కొన్నున్నాయి. వాయువ్య పాలిటెక్నిక్ సంస్థ, అఖిల విద్యాసంస్థ మొదలైనవి. ఈ విద్యా సంస్థల్లో పగటి తరగతులలో చదివినవారు కేవలం ఉత్తర ప్రత్యుత్తరాల తరగతుల వారికి సాయంకాలం తరగతులు వారికి బోధింపబడతాయి. వీటన్నింటికీ ప్రవేశ పరీక్షలు కూడా వుంటాయి.

పగటి తరగతులకు విద్యాభ్యాస కాలంలో జరిగే పరీక్షల లాంటివే వీరికి కూడ జరుగుతాయి. పరీక్షలకు చదువుకోవడం కోసం వారికి ఒక నెలరోజులు జీతం మీద సెలవు యివ్వబడుతుంది,

అవసరమైతే ఆ విద్యార్థులు మధ్య కాలంలో కూడా పరీక్షలకు కూర్చోవచ్చు. కావాలంటే యితర ప్రత్యేక విద్యా సంస్థలో జరిగేపరీక్షలకు కూడా కూర్చోవచ్చు. వివిధ విషయాలలోను ఒకదానితరువాత మరొకటి చొప్పున పరీక్షలు ఏర్పాటు చేయబడతాయి. ఆ పరీక్షా కార్యక్రమాన్ని సాయంకాలం తరగతులను చూసే శాఖవారు నిర్ణయిస్తారు. విద్యార్థులకిచ్చే తర్ఫీదు ఒక పథకం ప్రకారం కొనసాగింపబడుతుంది. దానిలో ప్రతివిషయంలోనూ ముఖ్యమయిన అంశాలకు ప్రాధాన్యత ఇవ్వబడుతుంది. వాటిపై ఎక్కువశ్రద్ధ వహించబడుతుంది. విద్యార్థులు తమ్ముతాము పరీక్షించుకోడానికి తోడ్పడే సన్నివేశాలు, అత్యంత ప్రత్యేకమైన సమస్యలకు సమాధానాలు అందజేయబడతాయి.

సాధారణంగా అనుభవజ్ఞులైన తర్ఫీదు ఫ్యాక్టరీలలోనూ, కర్మాగారాలలోను ఏర్పాటు చేయబడుతుంది. 200 మంది విద్యార్థులున్న ప్రతి ఫ్యాక్టరీలోనూ యిలాంటి తరగతి ఏర్పాటు చేయబడుతుంది. 150 మంది విద్యార్థులున్నచోట కూడా యీతర్ఫీదు ఏర్పాటు చేయబడవచ్చు. ప్రతి విద్యా సంవత్సర ఆరంభంలోను విద్యార్థులకు పాఠ్యపుస్తకమువ్రాయి యితర ఉపకరణాలు అందజేయబడతాయి. ఆయా విషయాలపై ఏయే యితర పుస్తకాలు సహాయకారులుగా వుంటాయో సలహాకూడ యివ్వబడుతుంది.

డిప్లమోల కోసం కృషిచేసే విద్యార్థులుపట్టభద్రులలో పనిచేసే విద్యార్థులుపట్ల ప్రత్యేక శ్రద్ధ వహించడం జరుగుతుంది. ఉత్తర ప్రత్యుత్తరాలద్వారానూ రాత్రి పాఠశాలలోను చదివి ఉత్తీర్ణులైన వారికి పగటి తరగతులలో చదివి ఉత్తీర్ణులైన వారికి ఒకే మాదిరి డిప్లమోలు యివ్వబడతాయి.

సోవియట్ యూనియన్‌లో విద్యాబోధన కోసం రేడియో ప్రసారాలు టెలివిజన్ ప్రసారాలు విరివిగా ఉపయోగింపబడుతున్నాయి. అధ్యాపకులు కూడ ఉపయోగింపబడుతున్నారు.

ఐ. ఎస్, బొగోలుబోవ్

విద్యాభ్యాసాన్ని పూర్తిచేసిన పౌరులందరూ కూడ యీ సాయంకాలం పాఠశాలలోను, ఉత్తర ప్రత్యుత్తరాల తరగతులలోను చేరవచ్చు. అయితే వాటిలో జరిగే ప్రవేశ పరీక్షలలో వారు ఉత్తీర్ణులు కావలసి వుంటుంది.

ఉత్తర ప్రత్యుత్తరాల ద్వారా కొనసాగింపబడే స్పెషలైజ్డ్ సెకండరీవిద్యాబోధనలో ప్రధాన మాత్రం, విద్యార్థులు తమ ఇష్టం వచ్చిన విషయాన్ని స్వతంత్రంగానే నేర్చుకునేట్లుచేయడం విద్యార్థులు పాఠ్య పుస్తకాలను చదివి నోట్సు రాస్తారు. ఉపాధ్యాయులు వాటిని తనిఖీ చేస్తారు. లేబొరేటరీలలో ప్రయోగాలు చేయడం పరీక్షలకు కూర్చోవడం అనేవి సంవత్సరానికి ఒక సారి. రెండుసార్లు జరుగుతాయి. అందుకోసం విద్యార్థులకు 30 రోజులు సెలవు యివ్వబడుతుంది. ఈసెలవు రోజులలో వారికి సమీక్షక ఉపన్యాసాలు, అభ్యాస సిద్ధమైన తర్ఫీదు, లేబొరేటరీలలో శిక్షణ, సమిష్టి చర్చలు మొదలైనవి ఏర్పాటు చేయబడతాయి.

సోవియట్ యూనియన్‌లో ఉత్తర ప్రత్యుత్తరాల ద్వారా ఉన్నత విద్యాబోధన చేసే ప్రధాన విద్యా సంస్థ మాస్కోలోని అఖిల యూనియన్ పాలిటెక్నిక్ విద్యాసంస్థ ఈ సంస్థలో 14 రకాల విషయాలు బోధింపబడుతున్నాయి. 86 వేల మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. అదేగాక సోవియట్ యూనియన్‌లో యాభైమంది విద్యాసంస్థలు ఇంకా కొన్నున్నాయి. వాయువ్య పాలిటెక్నిక్ సంస్థ, అఖిల విద్యాసంస్థ మొదలైనవి. ఈ విద్యా సంస్థల్లో పగటి తరగతులలో చదివినవారు కేవలం ఉత్తర ప్రత్యుత్తరాల తరగతుల వారికి సాయంకాలం తరగతులు వారికి బోధింపబడతాయి. వీటన్నింటికీ ప్రవేశ పరీక్షలు కూడా వుంటాయి.

పగటి తరగతులకు విద్యాభ్యాస కాలంలో జరిగే పరీక్షల లాంటివే వీరికి కూడ జరుగుతాయి. పరీక్షలకు చదువుకోవడం కోసం వారికి ఒక నెలరోజులు జీతం మీద సెలవు యివ్వబడుతుంది,

అవసరమైతే ఆ విద్యార్థులు మధ్య కాలంలో కూడా పరీక్షలకు కూర్చోవచ్చు. కావాలంటే యితర ప్రత్యేక విద్యా సంస్థలో జరిగేపరీక్షలకు కూడా కూర్చోవచ్చు. వివిధ విషయాలలోను ఒకదానితరువాత మరొకటి చొప్పున పరీక్షలు ఏర్పాటు చేయబడతాయి. ఆ పరీక్షా కార్యక్రమాన్ని సాయంకాలం తరగతులను చూసే శాఖవారు నిర్ణయిస్తారు. విద్యార్థులకిచ్చే తర్ఫీదు ఒక పథకం ప్రకారం కొనసాగింపబడుతుంది. దానిలో ప్రతివిషయంలోనూ ముఖ్యమయిన అంశాలకు ప్రాధాన్యత ఇవ్వబడుతుంది. వాటిపై ఎక్కువశ్రద్ధ వహించబడుతుంది. విద్యార్థులు తమ్ముతాము పరీక్షించుకోడానికి తోడ్పడే సన్నివేశాలు, అత్యంత ప్రత్యేకమైన సమస్యలకు సమాధానాలు అందజేయబడతాయి.

సాధారణంగా అనుభవజ్ఞులైన తర్ఫీదు ఫ్యాక్టరీలలోనూ, కర్మాగారాలలోను ఏర్పాటు చేయబడుతుంది. 200 మంది విద్యార్థులున్న ప్రతి ఫ్యాక్టరీలోనూ యిలాంటి తరగతి ఏర్పాటు చేయబడుతుంది. 150 మంది విద్యార్థులున్నచోట కూడా యీతర్ఫీదు ఏర్పాటు చేయబడవచ్చు. ప్రతి విద్యా సంవత్సర ఆరంభంలోను విద్యార్థులకు పాఠ్యపుస్తకమువ్రాయి యితర ఉపకరణాలు అందజేయబడతాయి. ఆయా విషయాలపై ఏయే యితర పుస్తకాలు సహాయకారులుగా వుంటాయో సలహాకూడ యివ్వబడుతుంది.

డిప్లమోల కోసం కృషిచేసే విద్యార్థులుపట్టభద్రులలో పనిచేసే విద్యార్థులుపట్ల ప్రత్యేక శ్రద్ధ వహించడం జరుగుతుంది. ఉత్తర ప్రత్యుత్తరాలద్వారానూ రాత్రి పాఠశాలలోను చదివి ఉత్తీర్ణులైన వారికి పగటి తరగతులలో చదివి ఉత్తీర్ణులై